## బాసరలో పోలీసుల మాక్ డ్రిల్

బాసర గోదావరి నదిలో గురువారం ఎస్పీ జానకీ షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు మాక్రోల్ నిర్వహించారు. శివంగి, స్పెషల్ టీంలు సుమారు 2 గంటల పాటు నదిలో మాక్ డ్రిల్ చేశారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వరద నీటిలో ప్రాణాలు ఎలా కాపాడాలో పోలీస్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.



### ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పనుల్లో
## అధికార యంత్రాంగం

10లో



- కలెక్టర్ ఆదేశాల మేరకు రంగంలోకి ఇరిగేషన్ అధికారులు
- ఎఫ్టీఎల్ హద్దు రాళ్ల ఏర్పాటు పనుల పరిశీలన..
- హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న స్థానిక మత్స్యకారులు..


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 20 జూన్ 2025 | ■ 14 పేజీలు




# యువత భవితపై రమ్మీ కల్చర్

- తెలంగాణలో ఆన్‌లైన్ రమ్మీ నిషిద్ధం..
- బానిసలవుతున్న టీనేజీ కుర్రాళ్లు
- ఉమ్మడి జిల్లాలో ప్రతీ రోజు చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- అప్పుల భయంతో బలవన్మరణాలు..

- వివరాలు 6వ పేజీలో

అత్యాధునిక టెక్నాలజీతో వస్తున్న సెల్‌ఫోన్ రాకాసి నుంచి యువతను ఆ భగవంతుడే కాపాడాలి.. ఏకీకారణ్యంలో కూర్చున్నా.. సిగ్నల్ ఉంటే చాలు.. ఎటువంటి సైట్‌నైనా చూసే అవకాశం అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది.. టెక్నాలజీ ఎంత ఉపయోగపడుతుందో అంతే అనర్థాలకు దారి తీస్తోంది.. తక్కువ ధరలకు 5జీ స్మార్ట్ ఫోన్‌లు లభిస్తుండటంతో కుర్రాళ్లు ఆన్‌లైన్ ఆటలకు అలవాటు పడుతున్నారు. రమ్మీ కల్చర్ యువత భవితపై పెను ప్రభావం చూపుతోంది. చదువులను పక్కన పెట్టి ఆన్‌లైన్ ఆటకు టీనేజీ కుర్రాళ్లు బానిసలుగా మారుతున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకొని రాష్టంలో నిషేధించబడిన రమ్మీ కల్చర్ ద్వారా నిత్యం లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రమ్మీ కల్చర్ యువత భవితపై పెను ప్రభావం చూపుతోంది.. నిషిద్ధ రమ్మీ కల్చర్‌తో టీనేజీ కుర్రాళ్లు బానిసలుగా మారుతున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికను ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలో నిషేధించబడిన రమ్మీ కల్చర్ ద్వారా ప్రతినిత్యం యువత లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు.. ఇటీవల మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్‌లో గేమ్ ఆడి రూ.15 లక్షల వరకు అప్పులపాలై బలవన్మరణానికి పాల్పడ్డాడు. యువత భవితపై ప్రభావం చూపుతున్న నిషిద్ధ రమ్మీ కల్చర్ మహమ్మారిపై ప్రత్యేక కథనం.

- ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



14

## అవగాహనతోనే 'సికిల్‌సెల్' నివారణ

- ప్రతీ ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- పోడు పేరుతో అటవీ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్
- గోండి భాషలో సికిల్‌సెల్ అనీమియాపై ఆదివాసీలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే

సికిల్ సెల్ అనీమియా వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ డాక్టర్ల సలహాలను, సూచనలను పాటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని గంగాపూర్ నిర్వహించిన సికిల్ సెల్ అనీమియా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోండి భాషలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి, లక్షణాల గురించి ఆదివాసీలకు అవగాహన కల్పించారు.

### నేరాల అదుపునకు
## అభయ మై టాక్సీ ఈస్ సేఫ్

జిల్లాలో నేరాల అదుపునకు పోలీస్ యంత్రాంగం వినూత్న చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రజలు ఎక్కువగా ప్రయాణించే ఆటోలు, జీపులు తదితర వాహనాల వల్ల అభద్రతభావానికి లోను కాకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఉట్నూర్‌లో అభయ మైటాక్సీ ఇస్ సేఫ్‌ను ప్రారంభించారు.

2



### ఫోన్ ట్యాపింగ్ కేసులో మంచిర్యాల
## నాయకుల వాంగ్మూలం



- కాంగ్రెస్ నాయకుడు ముజాయిద్‌కు ఏసీబీ కార్యాలయం నుంచి ఫోన్..
- వాంగ్మూలం నమోదు చేసిన సిట్ అధికారులు

14

రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో చెన్నూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాక్షులుగా తమ వాంగ్మూలాన్ని విచారణ నిర్వహిస్తున్న సిట్ అధికారులకు అందజేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విచారణకు హాజరై, సాక్షులుగా తమ వాంగ్మూలాన్ని సిట్ అధికారులకు అందజేశారు.

# నేరాల అదుపునకు అభయ మై టాక్సీ ఈస్ సేఫ్

- ఆటో డ్రైవర్లు, యజమానులు రూ 350/-
- రిజిస్ట్రేషన్, ఒక సంవత్సరం వరకు రూ1లక్ష బీమా
- అత్యవసర సమయంలో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి లొకేషన్ ట్రాక్ చేసే అవకాశం..
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఉట్నూర్‌లో 'అభయ మై టాక్సీ ఈస్ సేఫ్' ప్రారంభం






**ఉట్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నేరాల అదుపునకు పోలీస్ యంత్రాంగం వినూత్న చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రజలు ఎక్కువగా ప్రయాణించే ఆటోలు, జీపులు తదితర వాహనాల వల్ల అభద్రతభావానికి లోను కాకుండా ఇబ్బందుల రాకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఉట్నూర్ సబ్ డివిజన్ పరిధిలో అభయ మైటాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో ప్రయాణికులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలోని ఇప్పటివరకు 3,232 ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోగా అందులో ఉట్నూర్ సబ్ డివిజన్‌లో 850 ఆటోలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయన వివరించారు. ఆటోలలో ముందు భాగం, వెనుక భాగంలో క్యూఆర్ కోడ్, జిల్లా ప్రత్యేక నంబరు కలిగిన పోస్టర్ అతికించబడి ఉంటుందని, లోపలి భాగంలో ఆటో డ్రైవర్ వివరాలు, క్యూఆర్ కోడ్, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడే విధంగా పోస్టర్లను శాశ్వతంగా అతికిస్తున్నామని పేర్కొన్నారు. ప్రయాణికులు ఆ వాహనాలను ఎక్కిన వెంటనే క్యూఆర్ కోడ్ కనబడుతుందని, దానిని స్కాన్ చేసిన తర్వాత ప్రయాణికులకు వెబ్ అప్లికేషన్‌లోకి వెళ్తుందని, అందులో మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత, వారికి మూడు భద్రత ఆప్షన్లు కనబడతాయని వివరించారు. ట్రాక్ మై లొకేషన్, ఎమర్జెన్సీ కాల్, కంప్లైంట్ ఉంటాయని తెలిపారు. ప్రయాణికులకు కావలిసిన ఆప్షన్లు ఎంచుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందుతుందని ఎస్పీ తెలిపారు. ఆటోలలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ఉత్తమ రేటింగ్ కలిగిన ఆటోల డ్రైవర్లను, యజమానులకు అవార్డులను అందించి ప్రోత్సహిస్తామని అన్నారు. అభయ మై టాక్సీ ఇస్ సేఫ్‌లో ఆటో డ్రైవర్లు రూ. 350 చెల్లిస్తే ఒక సంవత్సరం పాటు లక్ష రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూర్ సీఐ జి మొగిలి, ఎస్సై మనోహర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు బాసటగా రైతు భరోసా

- బుధవారం నాటికీ రూ.156.95 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ. 156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54,195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు



**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎంసిఆర్ చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్‌లైన్‌లో https://tgob-mms.cgg gov.in లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కాగజ్‌నగర్‌లో అక్రమ కట్టడాల తొలగింపు



**కాగజ్‌నగర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని వసుంధర డిగ్రీ కళాశాల సమీపంలోని వీఐపీ విద్యాసంస్థ యాజమాన్యం డ్రైయిన్‌ను అక్రమంగా ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కాగజ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ అంజయ్య ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుండి జేసీబీతో తొలగించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్ఓ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్, టీపీబీఓలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## తక్కువ ధరకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానంటూ మోసం

- నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి
- పద్దుల సంఖ్యలో బాధితులు
- ఒక్కొక్కరి వద్ద లక్షన్నర రూపాయలు వసూలు
- నిర్మల్ జిల్లా భైంసా వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్న ప్రత్యేక బృందాలు

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
ఆయన ఓ ప్రభుత్వ ఉద్యోగి. ప్రభుత్వ స్థలాలు ఇప్పిస్తానంటూ ప్రజల వద్ద డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గురువారం వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మసుధానగర్‌కు చెందిన మహమ్మద్ తాజ్‌ద్దీన్ అలియస్ షాకీర్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో టైపిస్టుగా పనిచేస్తున్నాడు. ఆదిలాబాద్ పట్టణంలోని సర్వే నంబర్29/1 ఇందిరమ్మకాలనీ, ఖానాపూర్ శివారులో ఖాళీ ప్రదేశాలను చూపించి జిరాక్స్ నకిలీ పత్రాలను వారికి అందజేసి మోసం చేసేవాడని వివరించారు. పదుల సంఖ్యలో బాధితులు ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. లక్షన్నర తీసుకుని వారికి ప్రభుత్వ స్థలాలను పేరుతో ఖాళీ ప్రదేశాలను చూపించేవాడని డీఎస్పీ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిపై గతంలో ఏడు కేసులు నమోదు ఉన్నాయని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 170లో ప్రజలకు నకిలీ పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసులు నమోదయాయని తెలిపారు. బాధితులు ఎక్కువ సంఖ్యలో ఇంకా ఉండవచ్చని, బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి రాహుల్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ సేవలను కొనియాడారు. ఆయురారోగ్యాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ దేశ ప్రజలకు అమూల్యమైన సేవలను అందించాలని ఆకాక్షించారు. భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అవతారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు రాహుల్ గాంధీ కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ నాయకులు ఎం ఏ నయీమ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద, మాజీ కౌన్సిలర్ గేల్లీ రాజలింగు, మైనార్టీ నాయకులు నిజాం, ఎస్సీ సెల్ నాయకులు రేగుల రాజలింగు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ సన్నీ బాబు, వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ కౌన్సిలర్ కటకం సతీష్, శీను, సురేష్, నాయకులు శ్రీనివాస్, నెల్లి రమేష్, పిల్లి ఆనంద్, జంగపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

- భూ సమస్యలకు చరమగీతం..
- భూభారతితో రెవెన్యూ సేవలు మరింత చేరువ
- విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగనీయొద్దు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**సారంగాపూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు గ్రామస్తులకు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పరిష్కారాన్ని ఆశిస్తూ ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రజలంతా గ్రామ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని సూచించారు. కర్షల గుట్ట సర్వే నం. 582లో ఉన్న భూ సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన ప్రతి దరఖాస్తుపై రసీదు ఇవ్వాలని, పూర్తి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే సర్వేయర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠ శాల ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, శుభ్రత పట్ల నిరంతర శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటగది పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకుని బోర్డు పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నట్టుగా ప్రజల్లో విశ్వాసం పెరిగేలా బోధన చేయాలనీ, వందశాతం హాజరు నమోదు కావాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, యూనిఫాంలు, సైన్సు పరిజ్ఞానాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు అభిలాష్ (నెట్ బాల్), రమ్య (బేస్ బాల్) జాతీయ స్థాయిలో విశిష్ట ప్రదర్శన కనబరిచినందుకు వారిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈఓ రామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

### కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

మరణించిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.8 లక్షల భద్రత చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు తోడుగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా రావలసిన బెనిఫిట్స్‌ను సకాలంలో అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆనంద్ కుమార్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సీఐ రాణాప్రతాప్, పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయశంకర్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఏవో శ్రీనివాస్, ఖలీల్ పాల్గొన్నారు.

## సీపీఐ పట్టణ కమిటీ ఎన్నిక

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**





నిర్మల్ సీపీఐ పట్టణ కమిటీని గురువారం ఎన్నుకున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ విలాస్ తెలిపారు. పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బుక్కే రమేష్ సహాయ కార్యదర్శిగా నసీర్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మరో 17 మందిని పట్టణ కమిటీలో చేర్చడం జరిగిందని ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పద్మాకుమారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఖానాపూర్‌లోనే నిర్మించాలి



### ఖానాపూర్ అఖిలపక్షం నాయకుల డిమాండ్

**ఖానాపూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి మంజూరు కాగా దానిని ఖానాపూర్ ఎమ్మెల్యే ఉట్నూరుకు తరలించకపోవడం సమంజసం కాదని, దానిని ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని నిర్మించే ఏర్పాటు చేయాలని గురువారం ఖానాపూర్ అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఖానాపూర్ తెలంగాణ తల్లి చౌక్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో 47 ఎకరాలు ప్రభుత్వ వివిధ శాఖలకు కేటాయించగా, ఇంకా సుమారు 40 ఎకరాలు పైచిలుకు స్థలం మిగిలి ఉందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కేవలం 25 ఎకరాలు అవసరం ఉండగా స్థానిక తహసీల్దార్ ఇక్కడ స్థలం లేదని తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే దానిని ఉట్నూర్ పట్టణానికి తరలించకపోయి, ఖానాపూర్ అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నారని ఇకనైనా దాన్ని ఆపివేసి ఖానాపూర్ పట్టణంలో నిర్మించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కే గంగారావు, బీసీ రాజన్న, కొక్కుల ప్రదీప్, బీసీ రమేష్, తోకల బుచ్చన్న, గౌరీకర్ రాజు, సిహెచ్ రాజు, మనోజ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# 20 వరకు రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా వానాకాలం-2025 కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 44 వేల 425 మంది రైతులకు సంబంధించిన 165 కోట్ల 69 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 27 వేల 469 మంది రైతుల ఖాతాలలో 114 కోట్ల 75 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలన్నారు.

## రైతు వేదికలో చోరీ

### కంప్యూటర్, స్పీకర్ల అపహరణ

**చెన్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కిష్టంపేట రైతు వేదికలో చోరీ జరిగింది. బుధవారం రాత్రి రైతు వేదిక కార్యాలయం తలుపులను పగులగొట్టి లోనికి ప్రవేశించారు. కార్యాలయంలోని కంప్యూటర్, స్పీకర్లను దొంగిలించారు. గురువారం రైతులు గమనించి వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికృష్ణ చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చెన్నూర్ సీఐ, పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.





విద్యార్థులకు పప్పు, అన్నం..

## డీఈవోకు చికెన్ బిర్యానీ

### పాఠశాలను సందర్శించడానికి వచ్చిన డీఈవోకు రాచమర్యాదలు

**బజార్‌హత్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించడానికి వచ్చిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాచమర్యాదలు చేశారు. బజార్‌హత్నూర్ మండలంలోని పిప్పిరి, గిర్నూర్, బజార్ హత్నూర్ ప్రాథమిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలను గురువారం డీఈవో, ఎంఈవో సందర్శించారు. ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఓ పక్క పప్పు, అన్నంతో భోజనం చేస్తే డీఈవో, ఎంఈవోకు చికెన్‌తో భోజనం పెట్టి మర్యాదలు చేశారు. విద్యార్థుల భోజనం గురించి ఆరా తీయకుండానే వారు వెళ్లిపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం బియ్యంలో పురుగులు వస్తున్నాయని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ విషయమైన పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

### అగ్ని ప్రమాదాలపై

## అవగాహన ఉండాలి



**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఫైర్ అధికారి కార్తీక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపింగ్ మాల్స్, హాస్పిటల్ తదితర కమర్షియల్ భవనాలలో ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను సన్మానించిన

## గిరిజన గురుకుల సిబ్బంది

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
ఇటీవల ఉత్తమ పరిపాలన దక్షతకు గానూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతీయ అవార్డును అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను గురువారం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల సిబ్బంది కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అనిల్ కాంబ్లే, సురేష్, యోగేష్, గిరి, సతీష్, చందన, నిషత్ తదితరులున్నారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికి చేయూత పింఛన్లు






### నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
పేదల అభ్యున్నతికి చేయూత పింఛన్లు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేయూత పింఛన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న వారిలో ఎవరైనా మరణించినట్లయితే, వారి కుటుంబ సభ్యులకు వెంటనే పింఛన్లను మళ్లించాల్సిందిగా సూచించారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిధులు విడుదలైన వెంటనే పింఛన్ల చెల్లింపులు జరగాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు తగిన బాధ్యతతో వ్యవహరించాలని, పింఛన్లు ఇచ్చే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, అర్హులైన పింఛన్దారుల వివరాలను పకడ్బందీగా పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్ గోపాలరావు, ఐకెపి ఎడిసి చరణ్‌దాస్, డిపిఓ శ్రీనివాస్, డిపిఎం శోభ, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

### విజయవంతంగా పూర్తయిన

## రెవెన్యూ గ్రామ సదస్సులు



**జన్నారం, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
భూ భారతి రెవెన్యూ సదస్సు గురువారంతో అన్ని గ్రామాల్లో ముగిశాయని మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని బొబ్బెన గ్రామంలో భారతీ రెవెన్యూ సంస్థలు నిర్వహించారు. సందర్భంగా గ్రామంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటివరకు అన్ని గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో మొత్తం 565 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండల కేంద్రంలో పరిష్కారం అయ్యే వాటిని పరిష్కరించి ఇక్కడ పరిష్కారం కాని వాటిని జిల్లా కేంద్రానికి పంపిస్తామన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గంగరాజా, భానుచందర్, రైతులు పాల్గొన్నారు.

### 22న అయ్యప్ప స్వామి

## చరిత్ర పుస్తకావిష్కరణ

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి చరిత్రను తెలిపే పుస్తకాన్ని ఈనెల 22న నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించినట్టు కమిటీ సభ్యులు విగ్నేష్ శనిగరపు చిన్నయ్య తెలిపారు. గురువారం నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి చరిత్రను ప్రజలందరికీ చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జాప నరసయ్య జనార్ధన్ బద్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






### బీడీ కార్మికులకు

## పని దినాలు పెంచాలి

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయం తర్వాత ప్రధాన ఉపాధి కల్పిస్తున్న బీడీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని పరిధిలో పెంచాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలో బీడీ కార్మికులతో సమావేశం నిర్వహించి పరిశ్రమ రక్షణ కోసం ఈనెల 21, 22 తేదీల్లో నిజాంబాద్ జిల్లాలో కార్మికుల మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి ఈ సభలకు పెద్ద ఎత్తున మహిళా కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగన్న గఫూర్ లక్ష్మి గంగామణి పాల్గొన్నారు.

## 'దోస్త్' గడువు పెంపు

**బెల్లంపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత దోస్త్ డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగినది అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా.. మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని 25వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్‌సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్, బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ తిరుపతి తెలిపారు. వివరాలకు 9959269975 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

# యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని టి.జి.డబ్ల్యు.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి అన్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టి.జి.డబ్ల్యు.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగ, ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి అడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు శిల్పా మోహన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయుష్ సిబ్బంది శంకర్, గౌతమి, యోగా శిక్షకులు జీవన్ పాల్గొన్నారు.

# జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియాపై నివారణకు పకడ్బందీ చర్యలు



- సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన ఉండాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్



**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియా తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం పురస్కరించుకొని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని సాయి కుంటలో గల ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గిరిజన సంఘాల నాయకులు, ఆదిమ గిరిజన జాతుల కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియాను పూర్తిగా నివారించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, తాళ్లపేట, మందమర్రి, కాసిపేట లలో గల గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 40 సంవత్సరంల లోపు వయస్సు గల అందరికీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, సికిల్ సెల్ ఉన్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత వ్యాధిగ్రస్తులకు తగు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, జిల్లాలో రాపిడ్ రెస్పాన్స్ బృందాల ద్వారా స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేయడం, కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నివాస ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బంది, మందులను అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు. సికిల్ సెల్ ఎనీమయా నివారణ కోసం ప్రతి ఇంట్లో ఆకు కూరలు, కూరగాయలు, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఆదిమ గిరిజన జాతుల ప్రజలందరికీ వైద్య శిబిరంలో చికిత్సలు అందించడం జరిగిందని, ప్రతి గ్రామంలో ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం స్టాప్ డయేరియా కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎస్. అనిత, డా. కృపాబాయి, వైద్యాధికారులు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఉచితంగా వైద్య సేవలు...**

**కాసిపేట** : సికిల్ సెల్ వ్యాధిన భారిన పడిన వారికి ప్రభుత్వం తరుపున ఉచితంగా వైద్య సేవలు అందుతాయని కాసిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి కిరణ్ అన్నారు. గురువారం ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు సికిల్‌సెల్‌పై అవగాహన కల్పించారు. సికిల్‌సెల్ భారినపడ్డవారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. వారి పర్యవేక్షణలో ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు వ్యాధి ఉన్న వారికి యూనిక్ డిజేబుల్‌టీ ఐడెంటిఫికేషన్ కార్డు ఇస్తామన్నారు. దీనిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సికిల్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో మూడేళ్ల జైలు

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసి మోసం చేసిన వ్యక్తికి 3 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.8 వేలు జరిమానా విధిస్తు మొదటి అదనపు న్యాయమూర్తి డాక్టర్ పి.శివరామ్ ప్రసాద్ తీర్పును వెల్లడించారు. కోర్టు లైజన్ అధికారి జి. పండరి తీర్పునకు సంబంధించిన వివరాలను తెలిపారు. నార్నూర్ మండలంలోని బాబేఝరి గ్రామానికి చెందిన యువతితో బేల మండలంలోని సాంగ్వి పాఠాగూడకు చెందిన కినక జల్పత్ రావు(25)తో పరిచయం అయింది. ఆమెకు మాయమాటలు చెప్పిపెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేశాడు. కొన్ని రోజులకు తనను పెళ్లి చేసుకోవాలని అడుగగా అతడు తిరస్కరించి ఆమె గర్భం తో సంబంధంలేదని మోసం చేశాడు. దీంతో 2017 జూన్ 5న నార్నూర్ పోలీస్ స్టేషన్ బాధిత యువతి ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై కె.శ్రీకాంత్ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యువతి పాపకు జన్మనివ్వడంతో డీఎన్ఏ పరీక్ష జరిపి కినక జల్పత్ రావు తండ్రిగా నిర్ధారణ అయిందన్నారు. ఛార్జిషీట్ దాఖలు చేయగా లైజన్ ఆఫీసర్ జి. పండరి, కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి జాదవ్ శ్రీనివాస్ 10 మంది సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంజయ్ కుమార్ వై.రాగరే నేరాన్ని రుజువు చేయించగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ తీర్పును వెలువరించారు. ముద్దాయికి (మూడు) సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, రూ. 8వేలు జరిమానా విధించారు. బాధ్యుతారాలికి రూ. 5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశించారు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో, కేసు విచారణ చేయడంలో, కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.



# జుగా పతకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి చర్యలు



**కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రభారి గణేశ్ నాగరాజన్**

**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రధానమంత్రి జన్‌మన్, ధర్తీ అబ జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ (జుగా) పథకాల ద్వారా పీవీటీసీలు గిరిజనులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రభారి గణేశ్ నాగరాజన్ అన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పీవీటీజీలు, ఇతర గిరిజన సామాజిక వర్గాల గ్రామాలలో గృహాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, మత్స్య సంపద యోజన, పశు సంపద, గ్రామాల్లో సెట్‌టవర్ల ఏర్పాటు అంశాలపై సంబందిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం పీవీఈజీలు, గిరిజనుల అబివృద్ధికి చేపట్టిన ప్రధాన మంత్రి జన్ మన్, జుగా పథకం ద్వారా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఈ నెల 30 తేదీ వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఆధార్, ఆయూష్మాన్‌భారత్, అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, డీపీవో భిక్షపతి, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీఎంహెచ్‌వో సీతారాం, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి సురేష్, జిల్లా మత్స్య శాఖాధికారి సాంబశివరావు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని కేంద్ర ప్రతినిధి గణేశ్ నాగరాజన్ అన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రౌటసంకెపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో గిరిజనులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అన్ని విదాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రధాన మంత్రి జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గిరిజనులకు అందుతున్నాయనా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 102 గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కోసం ఈ పథకం ప్రారంభించామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, ఏసీఎంవో ఉద్దవ్, జీసీడీవో శకుంతల, క్రీడల అధికారి మీనారెడ్డి, ఎస్‌సీఆర్పీ రవీందర్, అనంత్, కార్యదర్శి మధుకర్ ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూతు స్థాయి అధికారులకు, నూతన అధికారులకు శిక్షణ అందించాలని తెలిపారు. నూతన ఓటరు గుర్తింపు కార్డులు, కుటుంబ సభ్యుల గుర్తింపు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / అయ్యా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతనంగా గుర్తించబడిన బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఫారం 6, 6ఎ, 7, 8, 8ఎల పూరింపు, పరిశీలన అంశాలపై తగు శిక్షణ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సభల పోస్టర్ల విడుదల

**లక్షెట్టిపేట, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేటలోని మార్కెట్ యార్డ్‌లో గురువారం సీపీఐ మహాసభల పోస్టర్లను మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మెదరి దేవవరం మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఫలితాలు ప్రజలకు అందడం లేదన్నారు. అరు గ్యారంటీలను అమలు చేసి సమగ్ర అభివృద్ధికి కార్యాచరణతో పనిచేయాలని పాలకులను కోరారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి , రామన్న సత్తన్న, రాజన్న, ఐలన్న, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.






# యువత భవితపై రమ్మీ కల్చర్

అత్యాధునిక టెక్నాలజీతో వస్తున్న సెల్‌ఫోన్ రక్కసి నుంచి యువతను ఆ భగవంతుడే కాపాడాలి... ఏ కీకారణ్యంలో కూర్చున్నా... ఏ ఎడారిలో నిలుచున్నా... సిగ్నల్ ఉంటే చాలు.. ఎటువంటి సైట్‌నైనా చూసే అవకాశం అత్యాధునిక టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చింది... ఎలాంటి నేరాలకైనా వీటి ద్వారా పాల్పడవచ్చు.. చివరకు ఉగ్రవాదులు సైతం బాంబుల్లా ఉపయోగిస్తున్నారు సెల్‌ఫోన్‌లను... అందుబాటులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీ ఎంత ఉపయోగపడుతుందో అంతే అనర్థాలకు దారి తీస్తోంది.. ప్రస్తుతం గరీబోడు సైతం ఉపయోగించే విధంగా తక్కువ ధరలకు 5జీ స్మార్ట్ ఫోన్‌లు లభ్యమవుతుండటంతో టీనేజీ కుర్రాళ్లకు సైతం సెల్‌ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాయి... తాజాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రమ్మీ కల్చర్ యువత భవితపై పెను ప్రభావం చూపుతుంది. నిషిద్ధ రమ్మీ కల్చర్‌తో టీనేజీ కుర్రాళ్లు బానిసలుగా మా రుతున్నారు.

- ■ తెలంగాణలో ఆన్‌లైన్ రమ్మీ నిషిద్ధం..
- ■ బానిసలవుతున్న టీనేజీ కుర్రాళ్లు
- ■ ఉమ్మడి జిల్లాలో ప్రతీ రోజు చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- ■ ఫేక్ జీపీఎస్‌లతో యథేచ్ఛగా ఆట

అందుబాటులో ఉన్న సాంకేతికను ఉపయో గించుకొని రాష్ట్రంలో నిషేధించ బడిన రమ్మీ కల్చర్ ద్వారా ప్రతినిత్యం యువత లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు... చదువులను పక్కనబెట్టి నిషిద్ధ రమ్మీ కల్చర్‌కు బానిసలవుతున్నారు.. యువత భవితపై పెనుప్రభావం చూపుతున్న నిషిద్ధ రమ్మీ కల్చర్‌కు అలవాటుపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్నేళ్ల క్రితం ఆన్‌లైన్ రమ్మీ కల్చర్‌ను నిషేధించారు.. చేతులో లేటెస్ట్ సెల్‌ఫోన్ ఉంటే చాలు.. ప్లేస్టోర్ ద్వారా ఫేక్ జీపీఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని ఇతర రాష్ట్రాల్లో లొకేషన్ సెలక్ట్ చేసుకుంటున్నారు... అనంతరం రమ్మీ కల్చర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు.. యువత.. ఒక ఫోన్ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకొని బ్యాంక్ అకౌంట్ నుంచి రమ్మీ కల్చర్ యాప్‌కు నగదు బదిలీ చేసుకుంటున్నారు.. డెబిట్, క్రెడిట్ కార్డు, పేటీయమ్‌లతో పాటు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సర్వీసులతో 100 రూ.ల నుంచి లక్ష రూపాయలు రమ్మీ కల్చర్ యాప్‌కు నగదు బదిలీ చేసుకుంటున్నారు.. రమ్మీ కల్చర్ యాప్‌లో పాయింట్ రమ్మీ, 101 పూల్ రమ్మీ, డీల్ రమ్మీ, 201పూల్ రమ్మీ లాంటి క్రీడలను ఆరుగురు వ్యక్తులు కలిసి ఆడుతున్నారు. ఆదిలాబాద్‌తో పాటు నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని పట్టణాలతోపాటు పల్లెలకు సైతం రమ్మీ కల్చర్ పాకిపోయింది.. ఇటీవల మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ఓ యువకుడు ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి రూ.15 లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు తీర్చే దారి లేక మనస్థాపంతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇప్పటికే వేలాది మంది యువకులు లక్షలాది రూపాయలు రమ్మీ కల్చర్ ద్వారా పోగొట్టుకుంటున్నట్లు సమాచారం. రమ్మీ కల్చర్‌కు బానిసై టీనేజీ కుర్రాళ్లు అప్పులు చేసి మరీ నిషిద్ధ రమ్మీ కల్చరను ప్రతి నిత్యం ఆడటం అలవాటుగా మారిపోయింది. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఫేక్ జీపీఎస్‌ను సెలెక్ట్ చేసుకొని బెంగు ళూరు, వైజాగ్ , చెన్నై లాంటి ముఖ్య నగరాల లొకేష న్‌లు ఏర్పాటు చేసు కొని క్రీడను ఆడుతున్నారు. క్లబ్‌లపై ఉక్కుపాదం మోపి జూదం నడవకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నతెలంగాణ ప్రభుత్వం ర మ్మీ కల్చర్‌పై దృష్టి సారించకపోతే యువత పెడదారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాహనాల తనిఖీ చేస్తున్న మాదిరి గానే పోలీసులు రమ్మీ ఆడుతున్న యువతపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

## డయాబెటిస్ లక్షణాలు ఉన్నాయా..?

### ▸▸ అయితే అలర్ట్‌గా ఉండాల్సిందే

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

ఏటా డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలామంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. దేశంలో 10 కోట్లకు పైగా మధుమేహ బాధితులు ఉన్నారని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇక ఒక్కసారి డయాబెటిస్ ఎటాక్ అయ్యిందంటే జీవనశైలిలో ఎన్నో మార్పులు చేసుకోవాల్సి వస్తుంది. అయితే ఈ వ్యాధి విషయంలో అతి పెద్ద సమస్య, దీని లక్షణాలు ఆలస్యంగా గుర్తించడమేనట. అయితే ఉదయం నిద్రలేచిన తర్వాత కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తే అలర్ట్ కావాల్సిందే అని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.





**అంటువ్యాధిలా డయాబెటిస్ :** ప్రజల జీవనశైలిలో మార్పులతో పాటు ఫ్రైడ్, జంక్ ఫుడ్ నిత్య జీవితంలో భాగమైంది. దీంతో పాటు మద్యం అలవాటు పెరిగిపోతోంది. వేళకు నిద్ర పోకపోవడం, ఆలస్యంగా మేల్కోవడం కూడా టైప్-2 డయాబెటిస్ పెరగడానికి కారణ మవుతోంది. ప్రస్తుతం దేశంలో డయాబెటిస్ అనే వ్యాధి ఒక అంటువ్యాధిలాగా వ్యాపిస్తోంది.

**మీలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? :** ఉదయం నిద్ర లేచిన సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దని డాక్టర్ అజిత్ చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం నిద్ర లేచిన అనంతరం అలసటగా ఉన్నట్లు అనిపించినా, తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వచ్చిన నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు. వీటితో పాటు గొంతు ఎండిపోవడం, అకస్మాత్తుగా ఆకలి పెరగడం లేదా తగ్గడం డయాబెటిస్ లక్షణాలు కావచ్చునని పేర్కొన్నారు. వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేస్తున్నారు. ఒకవేళ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం దానికి తగినట్లుగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

**మధుమేహాన్ని ఎలా నివారించాలి :** ఒకవేళ డయాబెటిస్ వచ్చినా రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చునని డాక్టర్ అజిత్ జైన్ పేర్కొంటున్నారు. దీంతో పాటు రోజూ గంటపాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయాలని సూచిస్తున్నారు. అంతే కాకుండా మీరు తీసుకునే ఆహారంలో చక్కెర, ఉప్పు మొత్తాన్ని తగినపాళ్లలో ఉండేలా చూసుకోవాలని, ప్రతిరోజు కనీసం 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలని చెబుతున్నారు. అలాగే ఫాస్ట్ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్ ,స్వీట్లు లాంటి వాటికి ఎంత దూరంగా ఉండే అంత మంచిదని డాక్టర్ అజిత్ జైన్ సూచించారు.

> టైప్-1 డయాబెటిస్ జన్యుపరమైన కారణాల వల్ల, టైప్-2 డయాబెటిస్ సరైన ఆహారపు అలవాట్లు పాటించకపోవడం వల్ల వస్తుంది. గతంలో 50 సంవత్సరాల తరవాత టైప్-2 డయాబెటిస్ వచ్చేది కానీ, ప్రస్తుతం 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు కూడా దీని బారిన పడుతున్నారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు డయాబెటిస్ సమస్యకు ప్రధాన కారణం.
>
> **బి.డాక్టర్ అజిత్ జైన్,**
> రాజీవ్ గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, ఢిల్లీ

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను పెంచి పేదవారిపై భారం మోపుతుందని, దేశంలో కుల మతాల గొడవలు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తుందని విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకొని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కుభీర్ ఏఎంసీ చైర్మన్‌గా ఆటో వాలా!

**కుభీర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రానికి చెందినటువంటి సామాన్య రాజకీయ కార్యకర్త జి.కళ్యాణ్ గత కొన్నేళ్లుగా ఆటో నడుపుతూ కార్యకర్తగానే ఉన్నారు.ఆటో నడుపుతూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఒంట పట్టించుకున్న కళ్యాణ్‌కు కుభీర్‌కు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కింది. మాజీ ఎమ్మెల్యే విటల్ రెడ్డి అనుచరుడుగానే ఉంటూ, ఆటో నడుపుతూ నేడు చైర్మన్ పదవికి ఎన్నిక కావడంతో సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే నిన్న ఆటో నడుపుతున్న క్రమంలోనే,మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నీకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఛాన్స్ వచ్చింది ప్రమాణ స్వీకారానికి రావాలని కళ్యాణ్ కి కాల్ చేశారు. వెంటనే ఆటోలో ఏఎంసీ కార్యాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించి,అదే ఆటోలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,నూతన ఏఎంసీ పాలక వర్గంతో కలిసి గ్రామ విఠలేశ్వరాలయం వెళ్లారు.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**



**ముథోల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు చదువుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని, సమస్యలుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కస్తూ రిబ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశా లలు, ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్, ఇతర హాస్టళ్ల అధికారులచే సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన సంద ర్భంగా మాట్లాడారు... ప్రతి వసతి గృహంలో టీచింగ్ పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత, విద్యార్థుల సంఖ్యను పెంచితే సౌకర్యాలు ఉన్నాయన్న విషయంపై ఆరా తీశారు. ప్రస్తు తం ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు మేస్ ఛార్జిలు, కాస్మోటిక్ చార్జీలు, ఎంత అందుతున్నాయి, ఇంకా కావాల్సిన సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా అన్న విషయంలో ఆరా తీశారు. సౌకర్యాలపై అడిగి తెలుసుకుని, మేజర్, మైనర్ రిపేర్స్ వివరాలు రాబట్టారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నచోట రానున్న రోజుల్లో ఇబ్బందులు కలగకుండా బాలికలకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామ న్నారు. స్థలం, గదులు ఉన్నాయా అన్న విషయన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాలలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో మరింత సంఖ్యను పెంచే యోచనలో ఉన్న ట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.దూర ప్రాంతంలో ప్రవేశం ఇవ్వడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షా కాలం ఉన్న తరుణంలో చిన్నారులకు వ్యాధులు ప్రబల కుండా పరిశుభ్రత పాటించడంతోపాటు, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రైవేటుకు దీటుగా వసతి గృహాలు ఉండాలని అధికారులకు సూచించారు.

# కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

**కార్యకర్తల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు**



**లోకేశ్వరం, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ, మండల, బ్లాక్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసేందుకు కార్యకర్తల నుంచి పార్టీ జిల్లా పరిశీలకుడు అవేశాఖాన్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో భైంసా ఏఎంసీ ఆనంద్రారావు, మాజీ ఎమ్మెల్యేలు వేణుగోపాలచారి, నారాయణ్ రావు పటేల్, విఠల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి తదితరులున్నారు.

**పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..**

**కుంటాల:** త్వరలో నిర్వహించే స్థానికసంస్థల ఎన్నిక ల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు ఎండీ అవేజాన్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో శ్రీహరిరావు, మాజీ ఎమ్మెల్యేలు వేణుగోపాలచారి, నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ అశోక్, ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
# లక్ష్యాలను సాధించాలి

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశిం చారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఓపెన్ స్కూల్, ఉల్లాస్, అంగన్వాడి చిన్నా రులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసిన వివరాలు, బడి బయట పిల్లలు, బడిమానివేసిన పిల్లలను గుర్తించిన వివరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 30 వరకు నమోదు ప్రక్రియ, ఉల్లాస్ యాప్‌లో అప్‌లోడ్, తదితర వాటిని పూర్తి చేయాలన్నారు.



## ఉన్నత చదువుల్లో రాణించడం
# అభినందనీయం

**ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జు**



**ఉట్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల వారణాసిలో ఐఐటీ సీటు సాధించిన పెందుర్ విఘ్నేశ్వర్ అనే విద్యార్థిని ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. విఘ్నేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ప్రసిద్ధి గాంచిన వారణాసి ఐఐటీ విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజినీరింగ్ లో సీటు సాధించడం హర్షణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ విఘ్నేశ్వర్ లాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ గోండు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం గంగారాం, పెందుర్ ప్రభాకర్, మాధవ్, విఘ్నేశ్వర్ తండ్రి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**జన్నారం, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని హౌజింగ్ పీడీ బన్సీలాల్ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావే శం నిర్వహించారు. అనంతరం మండలంలోని కామనపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్లన నిర్మాణాలను పరిశీలించాలన్నారు. బిల్లులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ఎప్ప టికప్పుడు నివేదికలు పంపాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రైతు భరోసా కాదు.. ఎన్నికల భరోసా

## రైతులకు అన్యాయం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం తప్పదు - మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి రైతు బంధువుని అందజేసి, వారికి అండగా నిలవగా, సీఎం రేవంత్ రెడ్డి అలాంటి మహోన్నత పథకాన్ని ఎన్నికల కోసం వాడుకోవడం సిగ్గుచేటని మాజీ మంత్రిజోగు రామన్న ధ్వజమెత్తారు. రైతుకు అన్యాయం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మాజీమంత్రి, జోగు రామన్న ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా డబ్బులు జమ చేస్తోందని, రైతు భరోసా ఎన్నికల భరోసాగా మారిందని ఎద్దేవా చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల ముందు సైతం ఇదే రీతిన రైతు భరోసా డబ్బులు వేసి... యాసంగి పంటల సీజన్ లో నాలుగు ఎకరాల వరకే రైతు భరోసా ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. రైతు బీమా సైతం అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజనలోనూ రైతుల సంఖ్యను భారీగా తగ్గించిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తుందని, క్రాప్ ఇన్సూరెన్స్ నోటిఫికేషన్ కోసం రైతులంతా ఎదురు చూస్తున్నారని, ప్రీమియం డబ్బులు కట్టుకునేందుకు సైతం అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో రైతులకు అన్యాయం చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతుల పక్షాన వారికి న్యాయం జరిగేంత వర కు బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు యాసం నర్సింగ్ రావు , మెట్టు ప్రహ్లాద్, మెస్రం పరమేశ్వర్, అశోక్ స్వామి, శ్రీనివాస్, పరమేశ్వర్, కుమ్రా రాజు, దయానంద్, తిరుపతి, జంగిల్ ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫాం

### వంద శాతం సబ్సిడిపై ఆయిల్ ఫామ్ చెట్లు

**బెజ్జూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ ఆయిల్ ఫామ్ పంట ప్రత్యామ్నాయా మారింది. బెజ్జూరు మండలం చిన్న సిద్దాపూర్ గ్రామంలో గురువారం ఆయిల్ ఫామ్ వంటలు రైతులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్రిక్స్ ఫామ్ అయిల్ ఇండస్ట్రీస్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ జాడి సచిన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగునును తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఎస్సీ ఎస్టీలకు రైతులకు 100% సబ్సిడీపై, బీసీ రైతులకు 90 శాతం సబ్సిడీపై ఆయిల్ ఫామ్ చెట్లను సరిపడా చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయిల్ సాగు ఎలాంటి నష్టం లేదని, ప్రభుత్వం ఏక రాకు రూపాయల 4200 నిర్వహణ కోసం అందిస్తుం దని, ఈ పంట నాలుగు సంవత్సరాలలో చేతికి అందు తుందని తెలిపారు. మార్కెట్లో ఆయిల్ ఫామ్ మొక్కలకు చాలా డిమాండ్ ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు.

## స్పోర్ట్స్ స్కూల్లో బాలికల పాఠశాలను కొనసాగించాలి



**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్తో బాలికల ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ గురువారం ఐటీడీఏ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్కు హైదరాబాద్లోని తన కార్యాలయంలో వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా కోవా లక్ష్మి మాట్లాడుతూ స్పోర్ట్స్ పాఠశాల ఏర్పా టు చేయడంతో ఇక్కడ కొనసాగిన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను వాంకిడి పాఠశాలకు తరలించడం జరిగిందని వారిని మళ్లీ పూర్వపు పాఠశాలకు తొలగించి ఇక్కడ కొనసాగించాలని కోరారు.

## 'సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు'

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, మధుసూదన్



**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొట్ల మల్లేష్, చింతకింది మధుసూదన్ తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులసమస్యలపై సంఘం తరపున అనేక పోరాటాలు చేస్తున్నామని, కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 14న వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్స్లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా మూడో మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్లు జిల్లా కమిటీని ప్రకటించారని, జిల్లా ఇంచార్జ్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ఉండగా, రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తూ, సన్నాహక కమిటీల పేరిట సంఘాన్ని విభజించే ప్రయ త్నం చేస్తూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. త్వరలో రాష్ట్ర కమిటీ పత్రికా ముఖంగా పూర్తి వివరా లు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె లక్ష్మణ్, అరికిళ్ల జీవన్ బాబు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపతి సత్తయ్య, తిరుపతి పాల్గొన్నారు.



## విపత్తుల నివారణకు ముందస్తు చర్యలు

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో వానాకాలం సీజన్లో విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉన్నట్టు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. గురువారం నిర్మల్ పట్టణంలోని బంగల్పేట్, వినాయకసాగలో ఎన్టిఆర్ఎఫ్ బృందాలతో వరదల వల్ల ప్రజలకు రక్షణ కల్పించే అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు పాల్గొని సిబ్బందికి సూచనలు అందించారు. పోలీస్ శాఖ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏ సాయం అడిగిన తప్పకుండా ఆ సహాయానికి సిద్ధంగా ఉండడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్పీలు అవినాష్ కుమార్ ఉపేందర్రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి

### నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్రెడ్డి

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ నిధులతో చేపట్టి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్రెడ్డి అధికా రులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి జరుగుతున్న అభివృద్ధి పనులపై రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఇందిరమ్మ ఇండ్లు సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పారిశుద్ధ్య నిర్వహణ తాగునీటి సరఫరా తదితర పథకాలపై సమీక్ష చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్రెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కల గకుండా సత్వరమే పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అధికారులు ఉన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీకి యువ నేతగా భావించే రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని గురువారం నాడు హర్షాతిరేఖలు వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రతిపక్షనేత కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. కాంగ్రెస్ నాయకులంతా రాహుల్ గాంధీ భగవంతుని దీవెనలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని దేశంలోని పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకుమంచి జరగాలంటే దేశం అభివృద్ధి దిశగా ముందుకు పోవాలంటే తప్పకుండా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు యువతకు దేశం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, సీనియర్ నాయకులు నయీమ్,రాష్ట్ర మహిళానాయకురాలు శారద, మాజీ కౌన్సిలర్ గేల్లీ రాజలింగు, మైనార్టీ నాయకులు నిజాం, ఎస్సీ సెల్ నాయకులు రాజలింగు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ సన్నీ బాబు, వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్, మాజీ కౌన్సిలర్ సతీష్, శీను, కొమ్ము సురేష్, సీనియర్ నాయకులు మత్తమారి శ్రీనివాస్, నాయకులు నెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసం అఖిల్, నాయకులు రియాజ్ పాల్గొన్నారు.



# ఏపీలో 'కుబేరా' టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్!

'కుబేరా' చిత్ర బృందానికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈనెల 20న మూవీ థియేటర్స్ లో విడుదల కానున్న నేపథ్యంలో టికెట్ ధరల పెంపునకు అనుమతిచ్చింది. సింగిల్ స్క్రీన్స్, మల్టీప్లెక్స్‌ల్లో జీఎస్టీతో కలిపి రూ.75 పెంచుకునేలా వీలు కల్పించింది. విడుదల తేదీ నుంచి 10 రోజుల వరకు మాత్రమే ఈ ధరలు అమల్లో ఉండనున్నట్లు తెలిపింది. ఇక తెలంగాణాలో టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పు లేదు. సింగిల్ స్క్రీన్, మల్టీ ప్లెక్స్ లో ఎప్పటి ధరలే కొనసాగనున్నాయి. అయితే తెలంగాణలో టికెట్ ధరలు పెంపు కోసం చిత్రబృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. టాలీవుడ్ కింగ్ నాగార్జున- ధనుష్ ప్రధాన పాత్రలో నటించి 'కుబేరా' చిత్రానికి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా ఫీమేల్ లీడ్ గా నటించింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ధనుష్- నాగార్జున, రష్మిక- ధనుష్ మధ్య సన్నివేశాలు ఆసక్తిని పెంచాయి. మరి థియేటర్స్ లో ధనుష్- నాగార్జున ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారో చూడాలి. కుబేరా చిత్రానికి సెన్సార్ బోర్డు U/A సర్టిఫికెట్ ఇచ్చింది. సెన్సార్ బోర్డు సూచనల మేరకు పలు మార్పులు చేసిన తర్వాత ఈ సినిమా నిడివిని 3 గంటల 2 నిమిషాలకు కుదించారు. డబ్బు, మాఫియా, ఎమోషన్స్ వంటి అంశాలతో ఒక సోషల్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించారు డైరెక్టర్ శేఖర్ కమ్ముల.



# గ్లామరస్ ఫొటో షూట్‌తో హీటెక్కిస్తున్న రూహి!

నటి రూహి సింగ్ నెట్టింట గ్లామరస్ ఫొటో షూట్ తో రెచ్చిపోయింది. రెడ్ టాప్, వైట్ బాటమ్ లో ఈ బ్యూటీ హాట్ ఫోజులు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. రూహి తెలుగులో మంచు విష్ణు 'మోసగాళ్లు' సినిమాలో నటించింది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా కనిపించే రూహికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. తరచూ తన గ్లామరస్ ఫొటోలతో తన ఫ్యాషన్ సెన్స్ ని ప్రదర్శిస్తుంటుంది. తాజాగా రెడ్ టాప్, వైట్ బాటమ్ లో రూహి హాట్ ఫోజులు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టిన రూహి 2014లో మిస్ యూనివర్సల్ పీస్ అండ్ హ్యుమానిటీ 2014 టైటిల్‌ను గెలుచుకున్నారు.ఆ తర్వాత నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ టాలీవుడ్, బాలీవుడ్ చిత్రాలతో అలరించింది. రూహి తెలుగులో మంచు విష్ణు, కాజల్ అగర్వాల్ నటించిన 'మోసగాళ్ళు' సినిమాతో అరంగేట్రం చేసింది.మధుర్ భండార్కర్ దర్శకత్వంలో వచ్చిన 'క్యాలెండర్ గర్ల్స్' సినిమాతో రూహి సింగ్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. సినిమాలతో పాటు, రూహి అనేక వెబ్ సిరీస్‌లలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు రూహి. 'చక్రవ్యూహ్', 'రన్‌అవే లుగై' వంటి సిరీస్‌లు ఆమెకు ఫుల్ క్రేజ్ తెచ్చాయి. రూహి కేవలం హిందీ, తెలుగులోనే కాకుండా తమిళంలో 'బొంగు' వంటి చిత్రాల్లో కూడా నటించింది.



# కర్ణాటకలో 'థగ్ లైఫ్' రిలీజ్‌కు లైన్లు క్లియర్

దర్శకుడు మణిరత్నం, హీరో కమల్ హాసన్ కాంబోలో 'థగ్ లైఫ్' సినిమా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. అయితే కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యల కారణంగా కర్ణాటకలో ఈ మూవీ విడుదలకు ఆటంకం ఏర్పడింది. అయితే ఈ మూవీ స్క్రీనింగ్‌కు రక్షణ కల్పిస్తామని కర్ణాటక ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ చిత్రం విడుదలపై ఎటువంటి నిషేధం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కన్నడలో ఈ చిత్రంపై బ్యాన్ విధించగా.. దీనిపై దాఖలైన పిల్‌ను న్యాయస్థానం విచారించింది. తరచూ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలు సంఘాలు ఆందోళనలు చేయడంతో కళాసృష్టి నిలిచిపోతోంది. ఇకపై వీటిని ఇకపమాత్రం కూడా కొనసాగించం. కేవలం ఒక అభిప్రాయం వల్ల సినిమాను ఆపేయాలా? స్టాండప్ కామెడీని నిలిపివేయాలా? అని న్యాయస్థానం బెంచ్ ప్రశ్నించింది. సినిమా స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి కోర్టులో పిటెషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో జూన్ 17వ తేదీన ఈ పిటెషన్‌పై విచారణ చేపట్టింది. దీంతో సుప్రీంకోర్టు కర్ణాటక ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. సీబీఎఫ్‌సీ నుంచి అనుమతి వచ్చిన ఈ మూవీ ప్రదర్శనను ఆందోళనకారులు అడ్డుకోకుండా చూడాలని తెలిపింది. సినిమా స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి కోర్టులో పిటెషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో జూన్ 17వ తేదీన ఈ పిటెషన్‌పై విచారణ చేపట్టింది. దీంతో సుప్రీంకోర్టు కర్ణాటక ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. సీబీఎఫ్‌సీ నుంచి అనుమతి వచ్చిన ఈ మూవీ ప్రదర్శనను ఆందోళనకారులు అడ్డుకోకుండా చూడాలని తెలిపింది.

# నీల్ ప్రాజెక్ట్ లో సప్త సాగరాలు బ్యూటీ..!



ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రతీ అప్డేట్ సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలో 'సప్త సాగరాల' బ్యూటీ రుక్మిణి వసంత్ తాజాగా షేర్ చేసిన పోస్ట్ సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక అద్దం సెల్ఫీని షేర్ చేస్తూ, "Tiger Tiger Burning Bright..." అనే క్యాప్షన్ పెట్టారు. అయితే అభిమానులు ఎన్టీఆర్‌ను ప్రేమగా "టైగర్" అని పిలుస్తారు. దీంతో ఈ ముద్దుగుమ్మ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ చిత్రంలో నటించనున్నారనే వార్తలు మొదలయ్యాయి. అంతేకాదు ఆ ఫొటోలో ఆమె టైగర్ ప్రింట్స్ ఉన్న షర్ట్ ధరించడం కూడా ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. అయితే దీనికి సంబంధించి నిర్మాతల నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయినప్పటికీ... రుక్మిణి ఈ పోస్ట్ ద్వారా అనధికారికంగా ప్రకటించింది అంటూ అభిమానులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ నుంచి దీపికా పదుకొనె తప్పకున్న తర్వాత.. ఈ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రాబోయే కొత్త ప్రాజెక్ట్‌లో కూడా రుక్మిణి వసంత్ కథానాయికగా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటి సినిమాతో కన్నడలో పెద్ద హిట్ అందుకుంది. ఈ సక్సెస్ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలను దక్కించుకుంటూ పాన్-ఇండియా స్టార్‌గా ఎదుగుతోంది ఈ బ్యూటీ.



# థ్రిల్లింగ్‌గా విరాటపాలెం ట్రైలర్

కొందరికి థ్రిల్లింగ్‌గా ఉండే సిరీస్‌లు, సినిమాలు అంటే ఇష్టం ఉంటుంది. అలాంటి వారి కోసమే సరికొత్త థ్రిల్లింగ్ సిరీస్ త్వరలో రాబోతుంది. అభిజ్ఞా, చరణ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్' వెబ్‌సిరీస్ త్వరలో రాబోతుంది. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన ఈ సిరీస్ జూన్ 27 నుంచి జీ5 (ZEE 5) వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. 1980ల సమయంలో ఓ గ్రామంలో ఉండే అమ్మాయిలు అక్కడ నుంచి పారిపోతుంటారు. ఎవరికైనా పెళ్లి జరిగిన రోజే చనిపోతుంటారు. దీంతో ఆ గ్రామంలో ఉన్న అమ్మాయిలు బయటకు వెళ్లిపోతుంటారు. అసలు అక్కడికి ఏ అమ్మాయి కూడా రాదు. అయితే పెళ్లి చేసుకున్న అమ్మాయిలు ఎందుకు చనిపోతారు? ఆ ఊరికి ఉన్న శాపం ఏంటి? ఆ ఊర్లో ప్రతి వధువు పెళ్లి రోజున ఎందుకు మరణిస్తుంది? దశాబ్ద కాలం నుంచి ఆ గ్రామంలో పెళ్లిళ్లు ఎందుకు జరగడం లేదు? అనే విషయాలతో సిరీస్‌ను చాలా థ్రిల్లింగ్ రూపొందించినట్లు ట్రైలర్‌లో తెలుస్తోంది. మరి మీరు ఒకసారి ట్రైలర్ చూడకపోతే ఒకసారి చూసేయండి.



# ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పనుల్లో అధికార యంత్రాంగం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఇరిగేషన్ శాఖ అధికారులు
- ఎఫ్టీఎల్ హద్దు రాళ్ల ఏర్పాటు పనుల పరిశీలన..
- హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు..





**లక్షెట్టిపేట, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణ పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఏఈ ప్రణీత్, తహసీల్దార్ దిలీప్ కుమార్ తో పాటు మున్సిపల్ సిబ్బంది ఎఫ్టీఎల్ హద్దు రాళ్ళ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. సుమారు 100 వరకు బండ రాళ్ళను ఇరిగేషన్ శాఖ నిర్ధారించిన ప్రాంతంలో మున్సిపాలిటీ సిబ్బంది గుంతలు తవ్వి హద్దు రాళ్ళను ఏర్పాటు చేస్తున్నారు. కాగా, స్థానిక మత్స్యకారులకు, రైతులకు ఇరిగేషన్ శాఖ సమాచారం ఇవ్వకుండానే ఎఫ్టీఎల్ హద్దులు ఎలా నిర్ణయిస్తారని చెరువు పరిరక్షణ సమితి కన్వీనర్ సప్ప రవి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మేడి నారాయణలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కలెక్టర్ ఆదేశాలతో ఇరిగేషన్ డీఈ కుమార్ పేర్కొన్నటువంటి ఎఫ్టీఎల్ పరిధిలోని పట్టా భూముల సర్వే నంబర్లు నేడు ఎఫ్టీఎల్ పరిధిలో ఎలా లేకుండా పోతున్నాయో అధికారులు సమాధానం చెప్పాల్సిన రోజు త్వరలోనే వస్తుందని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, ఎఫ్టీఎల్ నిర్ధారణ, హద్దురాళ్ళ ఏర్పాటు వివరాల కోసం ఇరిగేషన్ ఇంచార్జ్ ఏఈఈ ప్రణీత్ ను మీడియా ఫోన్ లో సంప్రదించగా స్పందించలేదు. పూర్తి స్థాయిలో ఎఫ్టీఎల్ హద్దు రాళ్ల ఏర్పాటు చేసే ప్రక్రియ ఇంకా కొనసాగనుంది.

# బీఆర్ఎస్ నాయకుడిపై దాడి.. తీవ్ర గాయాలు





**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు దగ్గుల మధుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తన చిన్ననాటి మిత్రులతో కలిసి పార్టీ చేసుకునే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తనపై దాడికి పాల్పడ్డారని, బీఆర్ఎస్‌లో కొనసాగడంతోనే తనపై వరుసగా దాడులు జరుగుతున్నాయని, గతంలో ను తనపై దాడికి పాల్పడ్డరని, ఎప్పటికైనా తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. దాడి చేసి గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దాడి ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు దీంతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ నాయకులతో తమకు ప్రాణభయం ఉందని, వారి నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మధుకు చికిత్స అందిస్తున్నా రు వైద్యులు. కక్ష పూరితంగానే నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వేణు మధుపై దాడి చేయించినట్లుగా కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న సీబ ప్రమోద్ రావు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరించారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**దండేపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండల కేంద్రంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి. మండల నాయకులు అక్కల వెంకటేశ్వర్లు గడ్డం శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్. బోయిడివెంగళ రావు. లింగాల తిరుపతి.కార్య కర్తలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కన్నెపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయుష్ వైద్యాధికారి సంజయ్ కుమార్ అన్నారు. యోగదశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రం లోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థు లతో కలిసి యోగా గురించి తెలుపుతూ ఆరోగ్య సూత్రాల ను వివరించారు యోగ శిక్షకురాలు రజిత విద్యార్థులతో యోగ ఆసనాలు వేయించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, దేవకర్ణ, మాలతి, స్వర్ణలత, పాల్గొన్నారు.

## రాధేశ్యాం సేవలు మరువలేనివి

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ వాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత మున్సిపల్ మాజీ చైర్మన్ లాలా రాధేశ్యాం అని బీజేపీ సీనియర్ నేత ఆదినాథ్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో లాలా రాధేశ్యాం 21వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి, సేవలను స్మరించుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, పాయల్ శరత్ లాలా మున్నా తదితరులున్నారు.

## యోగాతోనే ప్రశాంతత

**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతులై విద్యలో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని జిల్లా ఆయుష్ వైద్యాధికారి నారాయణరావు సోఫీనగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డానియల్ అన్నారు. గురువారం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు యోగాసనాలు నిర్వహించారు. కల్పన, మేరీ, సాగరిక, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



**నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యోగా సాధనలో భాగంగా అవసరమయ్యే యోగ మ్యాట్లు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సువర్ణ దుర్గ కంపెనీ సహకారంతో అందించిన వెయ్యి యోగ మ్యాట్లను జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల్లో యోగాపై అవగాహన పెంచాలన్నారు. కేజీబీవీలు, పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు యోగా సాధనలో భాగస్వాములవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలోనే యోగాను విద్యార్థుల జీవనశైలిలో భాగం చేయాలని సూచించారు. డిఈఓ రామారావు, ఎస్సీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, మోహన్ సింగ్, పరమేశ్వర్, కరుణ, రాజేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, నరసయ్య, కేజీబివి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**జైనూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా చూసి లోక్ సభలో ప్రజా సమస్యలపై భాజపా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గళం రాహుల్ గాంధీ అని తెలిపారు. మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాథ్ రావు మాజీ వైస్ ఎంపీపీ చెల్లె లక్ష్మణ్ మాజీ కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్ ఖాన్ కనక గంగారాం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## చోరీ కేసులో ఒకరి రిమాండ్

కాసిపేట, జూన్ 19 (ప్రభాత సమాచారం)
మండలంలోని పెద్దనపల్లిలో చోరీకి పాల్పడిన ఒకరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన పుత్తక వేణుగోపాల్ తన చెల్లితో కలిసి బెల్లంపల్లి మార్కెట్‌కు వెళ్లి వచ్చేసరికి ఇంటితాళం పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా బీరువాలోని రూ.3 వేల నగదు దొంగిలించినట్లు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా మధ్యాహ్నం నిందితుడు ఉత్తర్‌ప్రదేశ్‌కుచెందిన ప్రస్తుతం చంద్రవెల్లిలో ఉంటున్న మహ్మద్ నదీంను మధుర జంక్షన్ వద్ద పట్టుకున్నారు. నగదును సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## హైదరాబాద్‌లో కప్పర్లవాసి ఆత్మహత్య

తాంసి, జూన్ 19 (ప్రభాత సమాచారం)



తాంసి మండలంలోని కప్పర్లకు గ్రామానికి చెందిన జాజిమొగ్గ శంకర్ (58) గురువారం హైదరాబాద్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సవిత తెలిపారు. కప్పర్ల గ్రామానికి చెందిన శంకర్ కొంత కాలంగా ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. బోరబండ సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ కళాశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. బుధవారం రాత్రి మద్యం మత్తులో కళాశాల ఆవరణలో ఉరేసుకున్నాడు. గురువారం ఉదయం గమనించిన సిబ్బంది పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని భార్య పోచ్చు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు దుండిగల్ ఎస్సై తెలిపారు.

## మానసిక వేదనతో ఆత్మహత్య

మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)



హాజీపూర్ మండలంలోని కాపల్లి గ్రామానికి చెందిన చాకపల్లి సత్తయ్య (45) బలన్మరణానికి పాల్పడినట్లు ఎస్సైస్వరూప్‌రాజ్ తెలిపారు. గ్రామానికి చెందిన సత్తయ్య కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ, ఇతర కారణాలతో అప్పులు చేయడంతో మానసిక వేదనకు గురయ్యాడు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుమారుడు సిద్దార్థ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## బైకును ఢీకొట్టిన వ్యక్తి దుర్మరణం

మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)



మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట బుగ్గట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. ముల్కల్లకు చెందిన బొలిశెట్టి శ్రీనివాస్ (39) లక్షెటిపేటలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని తన బైక్‌పై ఇంటికి బయలు దేరిన శ్రీనివాస్.. బుగ్గట్టు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో చెట్ల పొదల్లో పడి అక్కడికక్కడే మృతి చెందారు. తెల్లవారు జామున గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. చెట్ల పొదల్లో నుంచి మృతదేహాన్ని బయటకు తీసిపోస్టు మార్టం నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. శ్రీను మృతితో ముల్కల్లలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లిని కలిసి మాజీ ఎంపీ సోయం

### జీవో 49ని రద్దు చేసి ఆదివాసీ గిరిజనులకు రక్షణ కల్పించాలని వినతి



ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరిట జారీ చేసిన జీవో 49 ఆదివాసీ హక్కులను కాలరాసేలా ఉందని దాన్ని వెంటనే రద్దు చేసి అక్కడి గిరిజనులకు స్వేచ్ఛ కల్పించాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేం దర్ రెడ్డిని కలిసి ఆదివాసీల సమస్యలపై చర్చించారు. ఆసిఫాబాద్, కాగజ్నగర్ డివిజన్లను ఏకపక్షంగా టైగర్ కన్జర్వేషన్‌లో కలపడంతో అడవులు, అటవీ భూములను నమ్ముకుని బతికే గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లుతుందన్నారు. పోడు భూముల సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభు త్వం సానుకూలంగా ముందుకు వస్తున్న క్రమం లో జీవో 49 జారీ చేయడం సరికాదన్నారు. 339 ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందు తున్నారన్నారు. అక్రమంగా పెట్టిన కేసులన్నింటిన్ని ఎత్తివేసి షెడ్యూల్ 5 ప్రకారం ఆదివాసీ గిరిజను లకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును సచివాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# బాలికను రక్షిద్దామని వెళ్లిన భైంసా పోలీసులపై దాడి

- మెదక్ జిల్లా చేగుంట మండలం బి.కొండాపూర్‌లో రాత్రి కలకలం
- మిమ్మల్ని చంపేస్తామంటూ ఎస్సైతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లపై విచక్షణ రహితంగా దాడి
- ముగ్గురికి తీవ్ర గాయాలు
- అతి కష్టం మీద ఘటన స్థలం నుంచి వెనుదిరిగిన పోలీసులు
- తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్ శరచంద్రకు హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో చికిత్స

ముథోల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)
నెల రోజుల కిందట అపహరణకు గురైన బాలిక ఆచూకీ కనుగొనేందుకు వెళ్లిన పోలీసులపై మూకుమ్మడి దాడిచేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం బి.కొండాపూర్‌లో రాత్రి కలకలం రేపింది. చేగుంట ఎస్సై చైతన్యరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన బాలిక అపహరణకు గురైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన భైంసా టౌన్ పోలీసులకు ఆమె మెదక్ మండలం పాతూరులో ఉన్నట్లు తెలిసింది. బుధవారం అక్కడికెళ్లి ఓ అనుమానితుడిని పట్టుకొని విచారించారు. బాలిక చేగుంట మండలం బి.కొండాపూర్‌లోని బ్యాగరి సురేష్ వద్ద ఉందని అతను వెల్లడించాడు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో సురేష్ ఇంటికెళ్లిన పోలీసులు బాలిక ఎక్కడని అడిగారు. తాము పోలీసులమని గుర్తింపు కార్డు చూపించారు. 'ఆ అమ్మాయి మా వద్ద ఎందుకుంటుంది.. ఉన్నా మీకెందుకు చెప్పాలి' అంటూ సురేష్ అతని తండ్రి చంద్రం దురుసుగా మాట్లాడారు. మైనర్‌ను దాచిపెడితే కేసులవుతాయని చెప్పారు. 'మా మీదే కేసులు పెడతారా.. మిమ్మల్ని చంపేస్తామంటూ..' చంద్రం, సురేష్, వారి బంధువులు రత్నవ్వ, వెంకటస్వామి, సంజీవ్‌లు కలిసి పోలీసులపై కర్రలతో మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. ఎస్సైతోపాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. శరత్‌చంద్ర అనే కానిస్టేబుల్ తల నుంచి రక్తం కారుతుండడంతో గ్రామంలోని మాజీ సర్పంచి ఇంటికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు గ్రామానికి చేరుకొని నిందితులను వాహనంలో తీసుకెళుతుండగా అదే కుటుంబానికి చెందిన బ్యాగరి సుప్రియ, మైసయ్య, రాజమల్లవ్వలు అడ్డుకొని వాహనం ఎదుట బైఠాయించారు. అతి కష్టం మీద నిందితులను చేగుంట పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బ్యాగరి సురేష్, చంద్రం, రత్నవ్వ, సంజీవ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. కానిస్టేబుల్ శరచంద్రకు హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మిగతా పోలీసులు ప్రాథమిక చికిత్స చేయించుకొని భైంసా వెళ్లిపోయారు. ఇదిలాఉంటే బాలికను నెల రోజుల క్రితం చేగుంట మండలానికి చెందిన నలుగురు యువకులు కిడ్నాప్ చేసి కొండాపూర్‌లో ఉంచినట్లు సమాచారం.

## కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాజేశ్వర్

జైనూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)



రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా రాజేశ్వర్ సియసత్ దినపత్రిక విలేఖరి అజర్ ఆధ్వర్యంలో పూలు శాలువతో ఘన సన్మానం చేశారు. రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో 36 సంవత్సరాలు గా పనిచేశారు ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జహెద్‌ఆలీ సీనియర్ లీడర్ అయ్యన్న గారి పోశెట్టి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ జీషన్ అలీ, ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్, ఫాజిల్ హస్మి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల సామగ్రి తరలింపు



ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)
స్థానిక సంస్థల సమరానికి ఎన్నికల సంఘం ఎప్పుడైనా నోటిఫికేషన్ విడుదల చేయవచ్చనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా పంచాయతీ అధికారులు తాజాగా ఎన్నికల సా మగ్రి తరలింపుపై దృష్టి సారించారు. రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారుల కరదీపికలు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్‌కు ముందు, తర్వాత పీవో చేసే ప్రకటనలు ఉంచే కవరు, మార్క్ ఓటర్ల జాబితా లాంటి సామగ్రి నెల కిందటే జిల్లాకు చేరింది. ఈ సామగ్రిని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని పంచాయతీ వనరుల కేంద్రంలో భద్రపర్చారు. ఎన్నికలు నిర్వహించనున్నట్లు వస్తున్న సంకేతాల నేపథ్యంలో సామగ్రిని మండలాల వారీగా వాహనాల్లో తరలిస్తున్నారు. ఇప్పటివరకు బజారత్నూర్, సొనాల, నేరడిగొండ తదితర తొమ్మిది మండలాలకు సామగ్రి పంపిణీ పూర్తి చేశారు. మరో 11 మండలాలు మిగిలి ఉండగా రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థా యిలో అందజేస్తామని డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్ రావు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక పోలింగ్‌కు ఒక్కరోజు ముందు సామగ్రిని మండల కేంద్రంలోని రిసెప్షన్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి అందజేస్తామన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

జైపూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)
నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు తెలిపారు. జైపూర్ అసిస్టెంట్ కమిషనరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బుధవారం సాయంత్రం కోటపల్లి పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి రాపనపల్లి అంత రాష్ట్ర బ్రిడ్జి వద్ద తనిఖీలు చేస్తుండగా కిష్టాపూర్‌కు చెందిన గూడ మనోహర్ రెడ్డి కారులో 48.6 కిలోల పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. వాటి విలువ రూ.1,45,800 ఉంటుందన్నారు. మహారాష్ట్రలోని సిరోంచకు చెందిన చింతవార్ శ్రీనివాస్, సింగిడివార్ నరేశ్‌తో కలిసి నాగపూర్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి మంచిర్యాల జిల్లాతో పాటు మ హారాష్ట్రలో విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు ఒప్పుకున్నాడు. మనోహర్ రెడ్డి పట్టుబడగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. 2018, 2025లో కూడా మనోహర్ రెడ్డిపై జైపూర్, తాండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. సమావేశంలో చెన్నూర్, శ్రీరాంపూర్ సీఐలు దేవేందర్ రావు, వేణుచందర్, కోటపల్లి ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్

ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)
బోరజ్ మండలంలోని లేఖర్వాడ గ్రామానికి చెందిన కోరం ఆదెల్లు, పెండల్వాడ గ్రామానికి చెందిన కాపిడె అశోక్‌ను గురువారం తహసీల్దార్ రాజేశ్వరి ఎదుట బైండోవర్ చేశారు. అక్రమంగా దేశీదారు విక్రయిస్తున్న నిందితులపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమె పేర్కొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన ఉండాలి

నెన్నెల, జూన్ 19 (ప్రభాత సమాచారం)
సికిల్‌సెల్ అనిమియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సికిల్‌సెల్ అనిమియా దినోత్సవం సందర్భంగా గురువారం జంగాల్‌పేటలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వ్యాధి సోకిన వారిలో రక్తహీనత తలెత్తుతుందని, రోగనిరోధకత శక్తి తగ్గడంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుందన్నారు. ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలతో తర్వాతి తరాలకు జబ్బు సంక్రమించకుండా జాగ్రత్తపడవచ్చని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో రహదారికి మరమ్మతులు



బెజ్జూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి గ్రామం నుంచి పెంచికలపేట మండలం వరకు రోడ్డు మార్గం చాలా అధ్వానంగా తయారైంది. వర్షాకాలం కావడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అయితే గత 6 నెలల క్రితం కూడా సలుగుపల్లి నుంచి పెంచికలపేట్ వరకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచన మేరకు ఆయన అభిమానులు, కార్యకర్తలు శ్రమ దానంతో రోడ్డు మరమత్తులు చేశారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచన మేరకు కోనేరు అభిమానుల శ్రమదానంతో రోడ్డు మరమ్మతు పనులు చేప ట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... పజల సమస్యలను తెలుసుకొని పని చేసే ఏకైక ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అని పేర్కొన్నారు. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసినందుకు మాజీ ఎమ్మెల్యేకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దండేపల్లిలో ముగిసిన రెవెన్యూ సదస్సులు

దండేపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)

దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు ముగిశాయి. గురువారం మండలంలోని ద్వారక, అందు గులపేట, జైతపేట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రజల నుండి వారు దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ సదస్సులలో మొత్తం 797 దరఖాస్తులు వచ్చాయని ఆ మండల తాసిల్దార్ రోహిత్, డిప్యూటీ తహసీల్దార్ మాధవి తెలిపారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి



సోన్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని బీజేపీ మండల అధ్యక్షులు మారా గంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం సోన్ మండలంలోని పాక్ పట్ల లో పీఎం మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకొని వనమోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తన జీవితంలో ఐదు మొక్కలు నాటేందుకు కష్టపడాలన్నారు.

## 'ప్రధాన మంత్రికి వినతులు'



నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

ఈనెల 23న జాతీయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కి వినతులు సమర్పించనున్నట్లు జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎంపీ లింగన్న పేర్కొన్నారు. గురువారం రాత్రి సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దీర్ఘకాలంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికైతే నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. పెన్షనర్లు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు.

## 'ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి'

నిర్మల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని గురువారం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఎన్‌హెచ్ఆర్సి పదాధికారులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల అనుమతులను కూడా పరిశీలించాలన్నారు. ఇందులో అజీజ్ సిద్దీఖీ, విజయ్, రాంప్రసాద్ ఉన్నారు.



# తాగునీటి కోసం మహిళల నిరసన



జైనూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

నార్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మైనార్టీ వార్డులో గత రెండు నెలల నుండి తాగునీటి, మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని స్థానికులు ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించడం జరిగింది. సామాజిక కార్యకర్త సోహెల్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీ వార్డులో గత రెండు నెలల నుంచి నీళ్లు లేకపోవడంతో స్థానికులో ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. నీళ్ల కోసం రెండు కిలోమీటర్ల దూరం నుండి స్థానికులు తీసుకురావడం జరుగుతుంది.గ్రామపంచాయతీ పరిధిలోని త్రాగునీటి పైప్ లైన్ ను కొన్నిచోట్ల ఇష్టం వచ్చినట్టు డామేజ్ చేసి నీళ్లు తీసుకోవడం జరుగుతుంది. కావున పైప్ లైన్ను మరమ్మతులు చేసి మైనార్టీ వాడకు నీళ్లు అందించాలని కోరారు.



## గూడులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

గృహ నిర్మాణ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బాన్సీలాల్

దండేపల్లి, జూన్ 19 (ప్రభాత సమాచారం)

గూడలేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని, అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని గృహ నిర్మాణ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బాన్సీలాల్ కోరారు. గురువారం దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఎంపీడీవో ప్రసాద్‌తో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బన్సీలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం చూపించిన కొలత ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ దశలోనే ఇంటి విస్తీర్ణం, ఏయే విడతలో డబ్బులు ఏవిధంగా వస్తాయే ముందే వారికి తెలియజేయాలని సూచించారు. ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఎంపీవో విజయప్రసాద్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మండలం తుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సును గురువారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంట శాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఐదేళ్ల వయస్సు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, విద్యాశాఖాధికారి ఉదయ్‌బాబు, తహసీల్దార్ పోచయ్య, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాల పంపిణీ



జైనూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

జైనూర్ మండలంలోని జంగావ్ గ్రామంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ రైతులకు ఉచితంగా పెసర్లు,కందులు మరియు మినుములు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ మండల ఎఫ్.ఇ.డబ్లు హన్వతే డిగాంబర్ మాట్లాడుతూ ఆదివాసీ రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రైతులందరూ సేంద్రియ వ్యవసాయం చేయుటకు మొగ్గుచూపాలిలని కోరారు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలను పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ రైతులు పెందుర్ అర్జున్,కొడప బాపురావు, సిడాం రాజు,బాపు రావు,సంస్థ వాలంటీర్లు పేందుర్ దివ్యజ్యోతి, మెస్రం రాజేరాం,నాగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ ఆలయానికి వెండి విరాళం

ఖానాపూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామపంచాయతీ పరిధిలో గల చింతలపేట దత్తాత్రేయ స్వామి ఆలయానికి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 32 వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం మణి, లక్ష్మీనారాయణ దంపతులు గురువారం కిలో వెండి విరాళంగా అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకుడు రాజశేఖర్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అతి పురాతనమైన ఈ ఆలయానికి వచ్చిన భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకం. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు మాసుల రాజేశ్వర్, బూరుగుల నాగేష్, పుప్పాల చిన్న నర్సయ్య, భక్తులు ఉన్నారు.



## మహిళ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)

రానున్న రోజుల్లో బూత్ లెవెల్లో మహిళ కాంగ్రెసు ను బలోపేతం చేయాలని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జీ అపర్ణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శోభారాణి సూచించారు. గురువారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మహిళా కాంగ్రెస్ బూత్ లెవెల్ సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి మహిళకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్షేమ పథకాల పట్ల ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలనిఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



- కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి..
- పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పని చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కేసుల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని జిల్లా పోలీసు యంతాంగానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం జిల్లాలోని పోలీసు సిబ్బంది అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో కలిసి స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి శనివారం రోజున పోలీస్ స్టేషన్ అధికారులు కోర్టు డ్యూటీ అధికారితో సమావేశం ఏర్పాటు చేసి ఆ వారం నందు జరిగిన కేసుల దర్యాప్తు కేసుల పురోగతిని పై సమీక్షించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్‌లలో కీలకమైన కేసుల ట్రయల్ వివరాలు పర్యవేక్షిస్తూ ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి. నేరస్తులు క్రమం తప్పకుండా కోర్టుకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలి. హాజరు కానీ పక్షంలో కోర్టు వారెంట్లను తీసుకొని నిందితునికి అందజేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత సాక్షులు పక్కాగా ఉండే విధంగా చూసుకోవాలి. కోర్టుల నందు శిక్షలు పడినప్పుడే ప్రజలలో పోలీసు వ్యవస్థ న్యాయ వ్యవస్థ పై నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. కోర్టులలో ఎలాంటి వారెంట్లు, సమన్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యమైన కేసుల లోఫోక్సో, ఎక్సైజ్, మర్డర్ కేసుల నందు ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను జిల్లాలో గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబిస్తూ ఉండాలని సూచించారు. హైవేలపై బ్లాక్‌స్పాట్‌లను గుర్తించాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో సూచిక బోర్డులు, ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల నుండి హైవే లకు వచ్చే రోడ్డు మార్గాలలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డిసిఆర్‌బి, కమ్యూనికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## 'కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ'

**జన్నారం, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలో బావి భారత ప్రధాని, అమేది పార్లమెంటు సభ్యులు, భారతదేశ దిక్సూచి యువ నాయకులు, రాహుల్ గాంధీ జన్మదినాన్ని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అవతారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు రాహుల్ గాంధీ కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

**నిర్మల్ జిల్లా కేంద్రంలో...**
**నిర్మల్ :** పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీసీసీ పరిశీలకులు అవేజ్, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాలకు పార్టీలో సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమానికి రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమా భీమ్ రెడ్డి ,అబ్దుల్ హాది, మాజీ మునిసిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షులు చిన్ను, మాజీ ఎంపీపీ లు కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,పాల్దే అనిల్ ,మాజీ ఏఎంసీ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాజీ కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి, నరేందర్, నేరెళ్ల వేణు, గంద్రత్ రమణ, మండల అధ్యక్షులు రాజేశ్వర్, సాగర్ రెడ్డి, మధుకర్‌రెడ్డి, దేవరకోట ఆలయ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**లక్షెట్టిపేట, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీలోని స్థానిక విశ్రాంతి భవనంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసింది గాంధీ కుటుంబం అని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర నిర్వహించిన నాయకుడు అని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆశ భావం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో భారత దేశ ప్రధాని రాహుల్ గాంధీ అని ధీమా వ్యక్తం చేసారు. పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మాజీ ఎంపిటీసీ వెంకట్ స్వామి గౌడ్, గుత్తికొండ శ్రీధర్, నవాబ్, అమీర్, హాజీ, రాజు, రవీందర్, గొపతి రమేష్, బుద్దె దేవా, రాకేష్, లచ్చన్న, కిషన్, కాంగ్రెస్ నాయకులు, వార్డ్అధ్యక్షులు పాల్గొన్నారు.



# సాగును అడ్డుకోవడంపై ఆగ్రహం



**నార్లాపూర్‌లో ఫారెస్ట్ అధికారులు, రైతుల మధ్య వాగ్వాదం**
**పట్టాలున్నా పంటలు వేయనివ్వరా అంటూ అంకుసాపూర్ గ్రామస్తుల మండిపాటు**

**కాగజ్‌నగర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నార్లాపూర్‌లో గురువారం సాగు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారు లపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకుసాపూర్ గ్రామానికి చెందిన రైతులు శంకర్, సోనేరావుకు సంబంధించి భూములు నార్లాపూర్ గ్రామ శివారులో ఉన్నాయి. ట్రాక్టర్ ద్వారా దుక్కులు దున్నుతుండగా, అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్ట్ భూములు దున్నడానికి వీల్లేదని అడ్డగించగా, రైతులు వారితో వాగ్వాదానికి దిగారు. ఏళ్ల తరబడి భూములు సాగు చేస్తున్నామని, రెవెన్యూ శాఖ నుంచి పట్టాలున్నాయని, ప్రభుత్వ పథకాలు సైతం అమలవుతున్నాయని రైతులు స్పష్టం చేశారు. అయినా అటవీ శాఖ అధికారులు వినకుండా అడ్డుకున్నారు. ఏదైన ఉంటే కార్యాలయానికి వచ్చి మాట్లాడుకోవలనడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు.

**రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు...**
అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీ నర్ లెండుగురే శ్యాంరావు అన్నారు. ఆయన అంకు సాపూర్‌కు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రెవెన్యూ పట్టాలున్నా భూముల్లో సాగు చేస్తున్నా అడ్డుకోవడం, తమపై కేసు పెడుతామని బెదిరించడం సరికాదని, పట్టా భూముల్లో సాగును అడ్డుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, గ్రామస్తులు ఉన్నారు.



## పెన్షన్ల పంపిణీలో అక్రమాలకు తావివొద్దు

**చేయూత అమలుపై వివిధ శాఖ అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమీక్ష**

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో చేయూత పథకం కార్యక్రమం పై గురువారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని సంబంధిత అధికారులకు కలెక్టర్ రాజర్షి షా దిశానిర్దేశం చేశారు. వర్క్ షాప్ ఆన్ చేయూత పెన్షన్ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ స్వచ్ఛ సర్వేక్షన్ 2025. భవన్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్లు పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ స్వచ్ఛ సర్వేక్షణ 2025 కార్యక్రమాలపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. వర్క్ షాప్ కు డైరెక్టర్ గోపాల్ రావు హాజరై చేయూత పెన్షన్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవోలకు మున్సిపల్ సిబ్బందికి వివరించారు. మరణించిన వారి పేర్లు తొలగింపు అనర్హులు ఏరివేత కొత్త పెన్షన్ దరఖాస్తులు మొదలగు వాటి గూర్చి డైరెక్టర్ వివరించడం జరిగింది. అనంతరం పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ గూర్చి డిఎల్‌పిఓ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. కోఆర్డినేటర్ స్వచ్ఛ సర్వేక్షన్ గూర్చి వివరించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి మాట్లాడుతూ శిక్షణలో ఇచ్చిన వివరాలు ఆధారంగా ఆయా పథకాల నిర్వహణను చేపట్టాలని, చేయుత పెన్షన్ల ను సకాలంలో అందించేటట్లు చూడాలని అనర్హులను, మరణించిన వారి పేర్లను తొలగించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అర్హులై ఉండి సదరం సర్టిఫికెట్ లేనివారు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ సమాచారం సరిగ్గా పూరించాలని స్వచ్ఛ సర్వేక్షన్‌లో అవార్డులు పొందే దిశగా కార్యదర్శులు ఎంపీడీవోలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి డిపిఓ రమేష్ ఏపీ డిడి ఆర్‌డిఎల్ పిఓలు ఎంపీడీవోలు ఎంవోలు పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**మందమర్రి, జూన్ 19 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తుని మార్చబోయే నాయకుడు, రాబోయే కాలంలో కాబోయే ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, తుంగపిండి విజయ్, వీరన్న, మైనారిటీ నాయకులు ఎండి ఇషాక్, కొక్కుల మధు యూత్ కాంగ్రెస్ నాయకులు ఒజ్జ గణేష్, మహేష్, చోటు, రాజేష్, కిరణ్ సతీష్, పృథ్వీ, సంపత్‌లు పాల్గొన్నారు.



# సికిల్‌సెల్ అనీమియా నివారణకు కృషి చేయాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- అటవీ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
- గోండి భాషలో సికిల్ సెల్ అనీమియాపై ఆదివాసీలకు అవగాహన
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్






**ఉట్నూర్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

సికిల్ సెల్ అనీమియా వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ డాక్టర్ల సలహాలను, సూచనలను పాటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో జరిగిన ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోండి భాషలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి, లక్షణాల గురించి ఆదివాసులకు వివరించారు.సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాల గల వ్యక్తులను వివాహం చేసుకోపోవడమే మంచిదని అన్నారు. వ్యాధి ఉన్న వ్యక్తిలో కొడవలి ఆకారంలో రక్తకణాలు ఉంటాయని తెలిపారు.వ్యాధి ఉన్న వారిలో రక్తహీనత, దీర్ఘకాల కామెర్లు,కీళ్ళ,ఛాతీ,నడుము వద్ద నొప్పులు ఉండటం చేతులు కాళ్ళు వాపు,దృష్టి సమస్యలు తలెత్తుతాయని అన్నారు.వ్యాధి ఉన్న వారు ప్రతి 3నెలలకు రక్తం ఎక్కించుకోవాలన్నారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల ప్రభలుతాయని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రూపాయి 500వందలకే గ్యాస్,200 వందల యూనిట్ల ఉచిత కరెంటు, రాజీవ్ యువ వికాసం పథకం కింద సబ్సిడీ లోన్లు, రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులను జామా చేస్తున్నట్లు తెలిపారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురి చెయ్యొద్దని అన్నారు. సాగు చేస్తున్న భూముల్లో కందకాలు తవ్వడం సరికాదని, రైతులు సహనాన్నీ పరీక్షించోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డిఎంఎచ్ఓ నరేందర్ రాథోడ్, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, ఐసిడిఎస్ పిడి మిల్కా, ఐసిడిఎస్ సీడీపీఓ ఉమాదేవి, డాక్టర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### ఉమ్మడి జిల్లాలో మూడు
## రోజులు భారీ వానలు..!

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

రాగల మూడు రోజులు పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పాటు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ విభాగం పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. అదే విధంగా శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జల్లాలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## జొన్న రైతులకు గుడ్ న్యూస్
### రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు

**ముథోల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం జొన్న రైతులకు జొన్న పంట కొనుగోలు డబ్బులను జమ చేయ మందని మాజీ కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే వేణుగోపాల చారి తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జొన్నలు అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమా కానున్నాయని, ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో మాట్లాడానని, ఇవాళ, రేపటితో జొన్న రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతాయనీ ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఇప్పటికే రైతు భరోసా జమ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మన్ననలు పొందుతుందన్నారు.

## గోదావరిలో పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

**ముథోల్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకుగాను బాసర గోదావరి నదిలో నిర్మల్ జిల్లా పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల పర్యవేక్షణలో టీమ్ శివంగి, స్పెషల్ టీమ్ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల పాటు గోదావరి నదిలో స్పెషల్ బోట్ల సహాయంతో శిక్షణ ఇచ్చారు. ప్రకృతి విపత్తులు ఎదురైన సమయంలో వరద నీటిలో ప్రాణాలు ఎలా కాపాడాలో కళ్లకు కట్టినట్టు చూపించారు. లోతైన నీటి ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ద్వారా రెస్క్యూ టీం పనివిధానాన్ని వివరించారు. విపత్తు లు సంభవించిన సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో డీడీఆర్ఎఫ్ ఏర్పాటైందని, భద్రతా పరంగా ఎలాంటి సమస్య లు ఎదురైనా జిల్లా పోలీస్ యంత్రాంగం అందుబాటులో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. బాసర



గోదావరి తీర ప్రాంతంలో మరోసారి ప్రాణనష్టం జరుగకుండా ఆలయ, రెవెన్యూ సిబ్బంది సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.

## కేసుల ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తి చేయాలి

**ఆసిఫాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**



పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసుల అధికారులతో గురువారం నెలవారీ నేర సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరిగతిన ఇన్విస్టిగేషన్ పూర్తి చేయడంతో పాటు బాధితులకు త్వరిగతిన పరిహారం వచ్చేలా చూడాలని అన్నారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్‌స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాము ఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాల న్నారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తు రికవరీ చేసి బాధి తులకు త్వరిగతిన అందేలా చూడాలన్నారు. వర్షాకాలంలో వరదలు సంభవించినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడ కుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదే శాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పెం డింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికా రులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూ రేలా పని చేయాలని సూచించారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ పోటీలు నిర్వహించాలన్నారు. డీఎస్పీలు రామానుజం, విష్ణుమూర్తి, పాల్గొన్నారు.




### ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షులుగా
## మంచిర్యాల కాంగ్రెస్ నేతలు
### వాంగ్మూలాన్ని సేకరించిన సీట్ అధికారులు

**మంచిర్యాల, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో చెన్నూరు నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాక్ష్యులుగా తమ వాంగ్మూలాన్ని విచారణ నిర్వహిస్తున్న సిట్ అధికారులకు అందజేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విచారణకు వారు హాజరై, సాక్షులుగా తమ వాంగ్మూలాన్ని సిట్ అధికారులకు అందజేశారు. విచారణకు హాజరైన వారిలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తవక్కల్ విద్య సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి ముజాహిద్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్‌తో పాటు గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వల్ల తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని వివరించారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ వెంకటస్వామికి మద్దతు తెలిపినందుకు తమపై ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు వారు అభిప్రాయపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలను వద్దనుకొని, విద్యావంతుడు, సౌమ్యుడైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్‌కు మద్దతు ఇచ్చినందుకు, తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. తమ ఫోన్ ట్యాపింగ్ చేయడంతో పాటు పోలీసులతో తమను బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. తమ ఫోన్ ట్యాపింగ్ గురైందని సిట్ అధికారులు తమకు తెలిపే దాకా తమకు తెలియలేదని విస్మయం వ్యక్తం చేశారు. స్టేట్ హోం సెక్రెటరీ నుండి తీసుకున్న అనుమతికి మించి సుమారు ఆరు నెలల పాటు తమ ఫోన్లను ట్యాప్ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వలన తమకు రాజ్యాంగం వల్ల తమకు లభించిన స్వేచ్ఛకు భంగం కలిగిందని ఆరోపించారు. ఆ సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామికి మద్దతు ఇస్తున్నామని, రాజకీయాలు తప్పుకోవాలని బెదిరింపులకు ప్రయత్నించారని, చట్ట విరుద్ధంగా తమ ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. తమను అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించి, ఫోన్ ట్యాపింగ్ పాల్పడిన అధికారులు, గత ప్రభుత్వ నాయకులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎయిర్‌పోర్టు త్వరగా ఏర్పాటు చేయాలి : ఎంపీ, ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, జూన్ 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో ఎయిర్ ఫోర్స్‌తో పాటు ఎయిర్‌పోర్ట్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని ఎంపీ నగేష్ కోరారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఈ విషయమై గురువారం ఢిల్లీలో ఐఏఎఫ్ అధికారి మహంతి జెఎస్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయనతో ఆయా అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్‌లో సరిపడ స్థలం ఉందని చెప్పారు. ఈ మేరకు ఐఏఎఫ్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జాయింట్ ఐఏఎఫ్, ఏఏఐ సమావేశం పెడతామని భరోసా ఇచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఆదిలాబాద్ జి ల్లాపై దృష్టి సారించారని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు.

